## రామప్ప శిల్పాలతో కీ చైన్ల ఆవిష్కరణ



రామప్ప శిల్పంతో రూపొందించిన కీ చైన్

వెంకటాపూర్, ఏప్రిల్ 5 : ప్రపంచ వారసత్వ కట్టడమైన రామప్ప దేవాలయాన్ని నిర్మించి 812 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శిల్పాలతో కూడిన కీ చైన్లను రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, కాకతీయ హెరిటేజ్ సభ్యులు ప్రొఫెసర్ పాండురంగారావు, ఉమ్మడి జిల్లా టూరిజం అధికారి శివాజీ ఆవిష్కరించారు. సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు కుసుమ సూర్యకిరణ్ ఆధ్వర్యంలో కీ చైన్లు తయారు చేయగా వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామప్ప దేవాలయాన్ని ప్రమోట్ చేయడానికి వివిధ రకాలైన భ్యాండీ క్రాఫ్టన్ తయారు చేయడానికి కల్చరల్ సొసైటీ కృషి చేస్తున్నదన్నారు. అలాగే ఆలయాన్ని వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్ కుటుంబ సమేతంగా సందర్శించారు. అర్చకులు హరీశ్‌శర్మ, ఉమాశంకర్ వారికి స్వాగతం పలికి రామలింగేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. శాలువాలతో సన్మానించి, ఆశీర్వచనం అందజేశారు. వారి వెంట ములుగు సీఐ శంకర్, ఎస్సై సతీశ్ ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న లక్ష్మీ నర్సింహారావు

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 : మండలంలోని రొయ్యూరులో మృతి చెందిన కొండగొర్ల చంటి కుటుంబాన్ని శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి భర్త రాజేశ్, పిల్లలను ఓదార్చారు. ఆయనవెంట నాయకులు తుమ్మ మల్లారెడ్డి, ఖాజాపాషా, కాకులమర్రి ప్రదీప్‌రావు, తాడూరి రఘు, జిట్ట ఈశ్వర్, కుమ్మరి చంద్రబాబు, జాడి భోజారావు, కాళ్ల రామకృష్ణ, సోదారి రమేశ్, కుర్మ శ్రీనివాస్, కొండగొర్ల తిరుపతి, జాడి లక్ష్మీనారాయణ, అల్లంల చంటి యాదవ్ ఉన్నారు.

## 24న ఉచిత విద్య ప్రవేశ పరీక్ష

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 5 :టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 24న జిల్లా కేంద్రంలో ఉచిత విద్య ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్య అందించే లక్ష్యంతో ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 4, 5 ,6 తరగతి విద్యార్థులు అర్హత పరీక్ష రాసి 5, 6 ,7 తరగతుల్లో ప్రవేశం పొందవచ్చని తెలిపారు. 80 మార్కులకు ఈ ప్రవేశ పరీక్ష ఉంటుందని, తెలుగు, గణితం, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం నుంచి ప్రశ్నలు ఉంటాయన్నారు. ఒకోక సబ్జెక్టుకు 20 మార్కుల చొప్పున మల్టీపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయని పేర్కొన్నారు. అర్హత పొందిన విద్యార్థులకు ప్రవేశం పొందిన తరగతి నుంచి డిగ్రీ ఆపై విద్య వరకు ఉచిత హాస్టల్ ప్రవేశంతో ఉచిత విద్య అందజేస్తారని తెలిపారు. గ్రామీణ నిరుపేదలు, తల్లిదండ్రులు లేని విద్యార్థులు అర్హులన్నారు. https://forms.gle/uhxD4Dj8oyxMUdPM7 గూగుల్ ఫామ్ నింపి పేరును నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9949174837, 9553405934, 9948936911 నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఎదిర పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో గోపారావు

వెంకటాపురం(నూగూరు) ఏప్రిల్ 5 : మండలంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపారావు శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన చిరుతపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఆనంతరం ఎదిర వైద్యశాలకు వెళ్లి రికార్డులను తనిఖీ చేశారు. వైద్యశాలలో ఉన్న సౌకర్యాలు, పరిసరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పిల్లల ప్రవర్తనను గమనించాలి

మహాముత్తారం, ఏప్రిల్ 5 : పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని ఎస్సై మహేందర్‌కుమార్ అన్నారు. ఇంటర్, టెన్త్ పరీక్షలు ముగియడంతో వారు స్వ గ్రామాలకు వచ్చారు. తల్లిదండ్రులు వారి కదలికలు, అలవాట్లు, మొబైల్ వాడకంపై ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు యువత అలవాటు పడుతున్నారని, దీనిని గమనించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా స్నేహితులతో కలిసి బావులు, చెరువుల్లో ఈతకు వెళ్లకుండా నిరోధించాలని ఆయన తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

**PUBLIC NOTICE**
**TO WHOMSOEVER CONCERN**

We regret to inform our valued customers that due to printing error, the "Use By" date on packets of Karani Dhania Powder Standard Grade (100 gm) of Batch No. JSO7240, LOT No. 1711770T has been incorrectly mentioned as "19-02-25" instead of correct date "19-02-26".

Please note that the product remains safe for consumption until 19-02-26, provided it is stored as per recommended conditions.

We apologize for any confusion caused and appreciate your understanding. For any queries please contact our customer care at 9160444351 or email care@karanispices.com

Sd/- **KARANI SPICES,**
Warangal (Telangana)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326545

**PLOT FOR SALE**



★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.

NT-329891

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**For Classified Ads**
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- హాజరైన అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నేతలు



భూపాలపల్లి రూరల్ : జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు.



ములుగు రూరల్ : జగ్జీవన్‌రామ్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న అడిషనల్ కలెక్టర్

ములుగు రూరల్/ భూపాలపల్లి రూరల్/ ఏటూరునాగారం/ మంగపేట/ తాడ్వాయి/ గోవిందరావుపేట/ చిట్యాల/ కాటారం/ మహదేవపూర్(కాళేశ్వరం)/ మల్హర్/ కృష్ణకాలనీ/ రేగొండ, ఏప్రిల్ 5: భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రజా సంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో ఆయా గ్రామాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ములుగు కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంపత్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించగా వివిధ ప్రజాసంఘాల నాయకులు, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రవిచందర్ పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో డీఎస్పీ రవీందర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీలో జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్ పాల్గొన్నారు. భూపాలపల్లి ఐడీవోసీ కార్యాలయంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, డీఆర్డీవో నరేశ్, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీఈవో రాజేందర్, డీఎస్పీ సంపత్‌రావు పాల్గొన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన జయంతికి ఏవో రాజ్‌కుమార్, అకౌంట్స్ మేనేజర్ నర్సింహ, ఉద్యోగులు విశ్వనాథం, సురేశ్, సమ్మయ్య పాల్గొన్నారు. మంగపేట మండలకేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పక్కన ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేశ్, పరికి శ్రీను, ఈసంపెల్లి సురేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు మన్యసీమ పరిరక్షణ సమితి (డోలుదెబ్బ) వ్యవస్థాపకుడు గొప్ప వీరయ్య చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం పార్టీలకు చెందిన నాయకులు సిద్ధంశెటి వైకుంఠం, రాధాకృష్ణ, కుడుముల లక్ష్మీనారాయణ, మైల జయరాంరెడ్డి, చిట్టిమల్ల సమ్మయ్య, పూసల నర్సింహారావు, జానకీరావు, బుట్టో, గుడివాడ శ్రీహరి, నరేందర్, హరికృష్ణ, ఎన్ఎస్ ప్రసాద్, నాగేంద్ర బాబు పాల్గొన్నారు. తాడ్వాయి తహసీల్‌లో తహసీల్దార్ సురేశ్‌బాబు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆర్ఐలు సాంబయ్య, సునీల్‌కుమార్, సిబ్బంది ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, వినోద్, రాము, భవాని, నాగరాజు పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలం పస్రాలో ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు ఇరుగు పైడి, జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పేరాల బలరామ్, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు పసుల భద్ర జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. చిట్యాల మండలంలో అంబేద్కర్ యువ జన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగంధర్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించగా జిల్లా కార్యదర్శి గురప్పు రాజేందర్, మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ హాజరయ్యారు. కాటారం మండలకేంద్రంలో బీఎస్పీ మంథని నియోజక వర్గ అధ్యక్షుడు బొడ్డు రాజబాబు ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు పాల్గొన్నారు. మహదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ ఆధ్వర్యంలో, టీజీబీ ఎదురుగా ఉన్న ప్రధాన కూడలి వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సూపరింటెంట్ డాక్టర్ చంద్రశేఖర్, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ బన్సోడ రాణీబాయి, మాజీ సర్పంచ్ కోట రాజబాబు, బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి పాల్గొన్నారు. మల్హర్ మండలం తాడిచెర్లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు కేసారపు నరేశ్, ప్రధాన కార్యదర్శి తాండ్ర రమేశ్ హాజరయ్యారు. భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. రేగొండ మండలంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మైస రమేశ్, చిలువేరు సంపత్, మేకల రవికుమార్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల్లో ఒకరి మృతి

### మరొకరికి తీవ్రగాయాలు



ఉప్పలయ్య(ఫైల్)

కాటారం, ఏప్రిల్ 5 : మండలంలో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. మండలకేంద్రానికి చెందిన పస్తం ఉప్పలయ్య (60) వంట సామగ్రి విక్రయిస్తుంటాడు. శనివారం కొత్తపల్లికి వెళ్లిన ఆయన ద్విచక్ర వాహనంపై కాటారానికి తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై బయ్యారం క్రాస్ సమీపంలో హనుమకొండ నుంచి కాటారం వస్తున్న కారు ముందు వెళ్తున్న ఉప్పలయ్య బైక్‌ను ఢీకొట్టింది. దీంతో ఉప్పలయ్య తలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చి 108 వాహనంలో భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన దవాఖానకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం అతడిని వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. అలాగే, శుక్రవారం రాత్రి కాటారం-మంథని మార్గంలో శంకరాంపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడడంతో మల్హర్ మండలం కేసరాంపల్లికి చెందిన బొమ్మన నరేందర్‌రెడ్డి తలకు తీవ్రగాయాలవగా పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. అయితే రహదారి విస్తరణ పనుల్లో భాగంగా హెచ్చరిక సూచికలు, రహదారి సరిగా లేకపోవడంతో ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

## అదుపు తప్పిన కారు

### నలుగురికి తీవ్రగాయాలు

మహాముత్తారం, ఏప్రిల్ 5 : మండలంలోని యామన్‌పల్లి పొలిమేర కాటారం-మేడారం ప్రధాన రహదారిలో శనివారం తెల్లవారు జామున ములుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకుపోయింది. ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ 108కు ఫోన్ చేయడంతో నలుగురిని భూపాలపల్లి వంద పడకల దవాఖానకు తరలించారు. వీరిది పెద్దపల్లి జిల్లా గోదావరిఖని కాగా, మేడారానికి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు ఎస్సై మహేందర్‌కుమార్ తెలిపారు.

## పరస్పర దాడులపై కేసు నమోదు

ములుగు రూరల్, ఏప్రిల్ 5 : బండారుపల్లి గ్రామంలో పరస్పర దాడులు చేసుకున్న ఇద్దరు మహిళలపై ములుగు పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామానికి చెందిన బలిజ సునీత, గూడపు స్వప్న పక్కపక్కనే ఉంటారు. కాగా, వ్యక్తిగత విషయంలో గొడవ జరిగి పరస్పర దాడులకు పాల్పడ్డారని పోలీసులు తెలిపారు. ఒకరిపై ఒకరు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు వారిరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

## నేత్ర దానం మహాదానం



నేత్ర దానం చేసిన మల్లమ్మ(ఫైల్)

రేగొండ, ఏప్రిల్ 5 : నేత్ర దానం మహా దానంతో సమానమని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల వరంగల్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రూపిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన పిట్ట మల్లమ్మ(65) శనివారం మృతి చెందారు. ఆమె భర్త రాయముల్ల, కొడుకు దేవేందర్ ఆమె నేత్రాలను దానం చేసేందుకు అంగీకరించారు. దీంతో అసోసియేషన్ సభ్యులు మల్లారెడ్డి, సతీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యాశాల ఎల్వీప్రసాద్ నేత్ర సేకరణ టెక్నీషియన్ లక్ష్మన్ ద్వారా నేత్రాలను సేకరించారు. వారికి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మల్లమ్మ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పగడాల సదయ్య, తోట మల్లిక్, పిట్ట సమ్మయ్య, ఐలయ్య, పన్నాటి రమేశ్ పాల్గొన్నారు.

# ప్రత్యేక విద్యామండలి ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాదావత్ రాజు

ఏటూరునాగారం, ఏప్రిల్ 5 : ఏజెన్సీ ప్రాంతాన్ని ప్రత్యేక విద్యా మండలిగా ఏర్పాటు చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్, హెచ్ఆర్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాదావత్ రాజు డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంత విద్యా రక్షణ-ప్రభుత్వ విధానాలపై శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో విద్య నిర్వీర్యానికి ప్రభుత్వాలు ప్రణాళికతో వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని, ప్రత్యేక డీఎస్సీ నిర్వహించాలని, ప్రమోషన్లలో ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని కోరారు. బాదావత్ రాజు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యను పర్యవేక్షించాల్సిన రాష్ట్ర గవర్నర్ గత కొన్ని సంవత్సరాలుగా తాత్సారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. మైపతి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతాల్లో విద్యా పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలని కోరారు. గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకుడు పొదెం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాంతాల్లో విద్యా రక్షణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పాల ఉప్ప స్వామి, గౌరవ అధ్యక్షుడు హట్కర్ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు, ఎస్సీ ఎస్టీల సంఘం జిల్లా అధ్యక్షుడు బాబూరావు, డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు రత్న ప్రవీణ్, పండిత పరిషత్ నాయకుడు సుభాష్, దిలీప్, రంగనాథ్, శ్యాం ప్రసాద్, సారంగపాణి, రాజు, ఎంఈవో మల్లయ్య పాల్గొన్నారు.

## దళితులకు గౌరవం కల్పించడం లేదు

### అధికారులను నిలదీసిన ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి చంద్రమౌళి

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 5 : దళితులకు సరైన గౌరవం కల్పించడంలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి అధికారులను నిలదీశారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో వివిధ దళిత సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులను ముందుగా వేదికపై ఆహ్వానించారు. తర్వాత దళిత సంఘాల నాయకులను ఆహ్వానించగా వెంటనే చంద్రమౌళి లేచి గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తమను ఆహ్వానించి అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కల్పించుకొని ఇక ముందు ఇలాంటి పొరపాట్లు జరగకుండా చూస్తానని సర్దిచెప్పడంతో ఆయన వేదిక పైకి వెళ్లారు.

## అడవుల రక్షణ మనందరి బాధ్యత

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 5 : అడవులను నరకకుండా పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. శనివారం భూపాలపల్లిలోని ఏఐటీయూసీ కొమరయ్య భవన్‌లో ప్రముఖ పర్యావరణవేత్త, గ్రీన్ వారియర్ జేవీఎస్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, సింగరేణి ఉద్యోగులకు పర్యావరణంపై అవగాహన కల్పించడానికి విశ్రాంతి ఉద్యోగి వలంటరీగా సేవలు అందించడం అభినందనీయమన్నారు. అనంతరం జేవీఎస్ చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

తాడ్వాయి, ఏప్రిల్ 5 : సైబర్ నేరాలతో పాటు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పస్రా సీఐ రవీందర్ అన్నారు. మండలంలోని కొడిశాలలో శనివారం తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించగా సీఐ హాజరయ్యారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, బెట్టింగ్ యాప్‌లు, ఎన్‌డీపీఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రస్తుతం ఈజీ మనీ కోసం బెట్టింగ్ యాప్‌లతో ప్రజలు తీవ్రంగా నష్టపోయి ప్రాణాలు తీసుకుంటున్నారన్నారు. ఈ యాప్‌లతో డబ్బులు పోవడమే తప్ప రావడం ఉండదని, వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడినట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## కిరాణా షాపుల్లో తనిఖీలు

వెంకటాపూర్, ఏప్రిల్ 5 : మండలంలోని పాలంపేట గ్రామ కిరాణ దుకాణాల్లో శనివారం నార్కోటిక్ డాగ్‌తో ఎస్సై సతీశ్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి లాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామంలో ఎవరైనా విక్రయించినా, సేవించినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రామప్ప సందర్శనకు వచ్చిన వాహనాలను తనిఖీ చేశారు. సివిల్, టీఎస్ఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రత్యేక డ్రైవ్‌లో 2,882 మందిపై కేసులు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 5 : జిల్లా పరిధిలోని గ్రామాల్లో నాటు సారాయి నిర్మూలనకు 2024 మార్చి నుంచి 2025 మార్చి 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 2,882 కేసులు నమోదు చేసినట్లు వరంగల్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 2,160 మందిని అరెస్టు చేసి 22,157 గుడుంబా, 4,259 కిలోల బెల్లం, 413 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అలాగే 5,43,085 లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేశామన్నారు. సరఫరా వ్యక్తులను అరెస్ట్ చేసి 1,400 మందిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు తెలిపారు. బైండోవర్‌ను ఉల్లంగించిన వారి నుంచి రూ.10,15,000 వసూలు చేసినట్లు వివరించారు.

**కాటారం పరిధిలో..**

కాటారం : కాటారం ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని ఐదు మండలాల్లో గుడుంబా నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కాటారం ఇన్‌చార్జి సీఐ కిష్టయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి, వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ అంజన్‌రావు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు గుడుంబా నిర్మూలనకు ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్, రెవెన్యూ, పోలీస్, అటవీ శాఖల సమన్వయంతో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు తెలిపారు. నాటు సారా తయారీకి వినియోగించే ముడి సరుకుల రవాణా, అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించి, గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు చెప్పారు. అలాగే, గుడుంబా రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి వాహనాలను సీజ్ చేసి నిందితులను బైండోవర్ చేసినట్లు తెలిపారు. కేసులో రెండోసారి పట్టుబడితే బ్రీచ్ కేసు రిమాండ్, జరిమానా విధించినట్లు వివరించారు.

## ఉరేసుకొని వ్యాపారి ఆత్మహత్య



దేవేందర్(ఫైల్)

ములుగు రూరల్, ఏప్రిల్ 5 : జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం ధనలక్ష్మి ఐరన్ హర్డ్‌వేర్ వ్యాపారి అంకం దేవేందర్ (52) ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య, కొడుకు, కుమార్తె హనుమకొండకు వెళ్లగా ఇంట్లో ఎవరూ లేరు సమయంలో మూడో అంతస్తులో ఉరేసుకొని మృతి చెందాడు. షాపులో పనిచేస్తున్న అబ్బాయి గుర్తించి హుటాహుటిన దేవేందర్‌ను చికిత్స నిమిత్తం ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. దేవేందర్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



రైతు కుటుంబాన్ని పరామర్శిస్తున్న జాటోత్ హుస్సేన్‌నాయక్

## నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలి

### జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్

వెంకటాపురం(నూగూరు) ఏప్రిల్ 5: నష్టపోయిన మక్కజొన్న రైతులకు పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అన్నారు. శనివారం ములుగు జిల్లా వెంకటాపురం(నూగూరు) మండలం బర్లగూడెం పంచాయితీ పరిధి చిరుతపల్లిలో అత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలను శనివారం ఆయన పరామర్శించారు. అనంతరం చిరుతపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలలో జిల్లా కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్‌జాదవ్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. హుస్సేన్‌నాయక్ మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరాగా చేసుకొన్న కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి నష్టపర్చాయన్నారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించడంలో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ విషయమై అధికారులు అలసత్వం వహించొద్దని ఆయన సూచించారు. కలెక్టర్ దివాకర మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించామని తెలిపారు. విత్తనాలు సరఫరా చేసిన కంపెనీలతో చర్చలు జరిపి పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంట నష్ట పోయిన రైతులు ఆందోళన చెందొద్దని పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్ పాల్గొన్నారు.

## మొరాయిస్తున్న రాజీవ్ యువ వికాసం వెబ్‌సైట్

వాజేడు, ఏప్రిల్ 5 : రాజీవ్ యువ వికాసం వెబ్‌సైట్ సర్వర్ మొరయిస్తుండడంతో మీసేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సెంటర్ల వద్ద లబ్ధిదారులు గంటల తరబడి వేచిఉండాల్సిన పరిస్థితి ఎదురవుతున్నది. కొన్నిసార్లు మీసేవ సర్వర్లు సైతం మొరయిస్తుండడం సర్వర్ ఎర్రర్ వస్తుండడంతోపాటు ధ్రువీకరణ పత్రాల ప్రింట్లు సైతం రాక అవస్థలు పడుతున్నారు. మీసేవ నిర్వాహకులతో పాటు లబ్ధిదారులు నిరాశ చెందుతున్నారు. అధికారులు స్పందించి సర్వర్ ఇబ్బందులు లేకుండా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

కృష్ణకాలనీ, ఏప్రిల్ 5 : కేటీకే -1 ఇంక్లైన్‌లో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీలు గంగసారపు శ్రీనివాస్, గురుజపెల్లి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కేటీకే -1 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ సదయ్య ఆధ్వర్యంలో ఫిట్ కమిటీ మీటింగ్ ఏఐటీయూసీ కొమురయ్య భవన్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీనివాస్, సుధాకర్‌రెడ్డి, అసిప్ పాషా, వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్ పాల్గొని మాట్లాడారు. కార్మిక సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే మేడే విజయవంతంపై సమావేశంలో చర్చించారు. బ్రాంచ్ కమిటీ, ఫిట్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

## కేటీకే-5 ఇంక్లైన్‌లో చలివేంద్రం ప్రారంభం

కృష్ణ కాలనీ, ఏప్రిల్ 5 : సింగరేణి భూపాలపల్లి ఏరియాలోని కేటీకే- 5 ఇంక్లైన్ గనిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం డీజీఎం జాకీర్ హుస్సేన్ ప్రారంభించి, ఓఆర్ఎస్ నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ వేసవిలో డీహైడ్రేషన్, ఉప్పు సమతుల్యత సమస్యలు పెరుగుతాయని, అందుకే ఈ చలివేంద్రం ద్వారా ఉద్యోగులకు ఓఆర్ఎస్ నీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర్, 5-బీ పానెల్ పీ అభిషేక్, వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ కుమార్, పిట్ సెక్రటరీలు దొర్నాల తిరుపతి, చుంచుల గట్టురాజు పాల్గొన్నారు.



గోవిందరావుపేట : రమేశ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

## స్నేహితుడి కుటుంబానికి చేయూత

గోవిందరావుపేట, ఏప్రిల్ 5 : గోవిందరావుపేట గ్రామానికి చెందిన కుసుమ రమేశ్ ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న 1996-97 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబాన్ని శనివారం పరామర్శించి, రూ.28,500 అందజేశారు. పోశాలు, సతీశ్, కుమార్, గోపి, ఏడుకొండలు, సురేశ్, శ్రీధర్ పాల్గొన్నారు.

**రామకృష్ణాపూర్(టీ)లో..**

టేకుమట్ల : మండలంలోని రామకృష్ణాపూర్ (టీ) గ్రామానికి చెందిన మోకిడి రాజు భార్య సంధ్యారాణి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని భర్త రాజు పదోతరగతి స్నేహితులు శనివారం పరామర్శించారు. రాజు పిల్లల పేరుపై రూ.50వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి, అందజేశారు.


## బాధితుడికి ఆర్థికసాయం

మహాముత్తారం, ఏప్రిల్ 5 : మండలంలోని ములుగుపల్లి గ్రామానికి చెందిన బోనాల సంతోష్ కుమార్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో కాటారం స్వర్ణకార సంఘం బాధ్యులు శనివారం దవాఖానకు వెళ్లి సంతోష్‌కుమార్‌కు రూ.6 వేల ఆర్థిక సాయం అందజేశారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం

టేకుమట్ల, ఏప్రిల్ 5 : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం మండలంలోని వాగు అవతలి గ్రామాలైన రాఘవారెడ్డిపేట, ఆరెపల్లి, గుమ్మడవెల్లి, కుందనపల్లి, వెల్లంపల్లి, దుబ్యాల, ఎంపేడు, వెంకట్రావ్‌పల్లి గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో రూ.3.75కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు, రాఘవరెడ్డిపేట నుంచి వెల్లంపల్లి వరకు బీటీ రోడ్డు పనులు, వెల్లంపల్లిలో కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే, వెల్లంపల్లిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. కుందనపల్లిలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాఘవారెడ్డిపేట, వెంకట్రావ్‌పల్లిలో జరిగిన పాదయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కోటగిరి సతీశ్‌గౌడ్, కృష్ణారెడ్డి, రవి, పుతి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

## 100ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



రోడ్డు విస్తరణ కోసం చెట్లను తొలగిస్తున్న సిబ్బంది

గణపురం, ఏప్రిల్ 5: మండలకేంద్రంలో 100ఫీట్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ నిర్మాణం కోసం రోడ్డు విస్తరణ పనులు మొదలయ్యాయి. ఇందుకోసం ప్రభుత్వం రూ.18 కోట్లు మంజూరు చేసింది. రెండు నెలల క్రితం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పనులకు శంకుస్థాపన కూడా చేశారు. దీంతో గ్రామ పంచాయతీ అధికారులు సర్వే చేసి రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ చేసి బిల్డింగ్ యజమానులకు నోటీసులు కూడా జారీ చేశారు. తాజాగా శనివారం నుంచి రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెట్లను తొలగిస్తున్నారు.